**బెజ్జంకి జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి....**




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**పంచాయతీరాజ్ రోడ్లకు నిధులు విడుదల చేస్తాం...**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 88 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 26 మార్చి 2026


## ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

- ఇరాన్‌ను సైనికంగా అంతమొందించాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్,25(పిసిడబ్ల్యూ న్యూస్):**ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో తాము గెలిచా మని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రటించుకున్నారు. ఈ పోరులో ఇరాన్‌ను సైనిక పరంగా అంతమొందించామని ఆయన అన్నారు. ఆ దేశం ఇకపై ఎప్పటికీ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకూడదనేదే తమ మొదటి షరతు అని.. దానికి ఇరాన్ అంగీకరించిందని మిగతా2లో...



## పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలకు కేసు

- స్పీకర్‌తో సహా ఏడుగురికి హైకోర్టు నోటీసులు




# రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు

### అపోహలు, వదంతులు నమ్మవద్దు

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ

**హైదరాబాద్,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శాసనమండలి సమావేశపు హాలులో రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావులతో కలిసి గ్యాస్, పెట్రోల్ సరఫరాలను సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, గ్యాస్ నిల్వలు, పంపిణీలో ఎటువంటి ఇబ్బంది లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అపోహలు కలిగించే మాధ్యమాల కథనాలతో ఆందోళన చెందవద్దని వినియోగదారులకు సూచించారు. మిగతా2లో...



# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

- మరిన్ని నౌకలు భారత్‌కు చేరుకునే అవకాశం
- పశ్చిమాసియా పరిస్థితులపై అఖిలపక్షంలో ప్రభుత్వం వివరణ
- సమస్య ఎదుర్కొనేందుకు ఉమ్మడిగా సాగాలని నిర్ణయం



**న్యూఢిల్లీ,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశ ఇంధన భద్రత స్థిరంగా ఉందని, అదనపు సరకుతో నౌకలు వస్తున్నాయని కేంద్ర అన్ని రాజకీయ పార్టీలకు భరోసా ఇచ్చింది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం పార్లమెంటు భవనంలో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఒక గంటా 45 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మిగతా2లో...

## కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

- నాలుగు పేజీల రాజీనామా లేఖ విడుదల
- పదేళ్లుగా అవమానాలు భరించాక కూడా...పట్టించుకోరా..?
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందన్న భావనే లేదు
- ఇక రేవంత్ రెడ్డిపైనే తన పోరాటం అన్న జీవన్ రెడ్డి




# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

- అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేస్తాం
- స్వాధీనం చేసుకోని ఇళ్లకు కొత్తవారికి కేటాయిస్తాం
- ఇందిరమ్మ ఇళ్లపై అసెంబ్లీలో చర్చలో మంత్రి పొంగులేటి






## కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్

- ఫార్ములా రేస్ కేసు పెట్టిందే అందుకు..?
- పునరుద్ఘాటించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫార్ములా ఈ రేసు కేసు పేరిట రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేయ డంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్ల నాలుగు నెలలైందని.. ప్రభుత్వానికి సంబంధించిన పత్రాలు, మిగతా2లో...

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

- 27న శ్రీరామనవమి రోజు పార్టీ పేరు ప్రకటన



**హైదరాబాద్,మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలంగాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి.

మిగతా2లో...




## ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

- అసెంబ్లీలో ప్రశ్నించిన హరీష్ రావు

# రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్ కొరత లేదు

- డీలర్లు స్వయంగా ప్రకటన చేశారు
- కొందరు కావాలనే పుకార్ల వ్యాప్తి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి



# స్థిరంగానే భారత్ ఇంధన భద్రత

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కాంగ్రెస్ నేతలు ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ధర్మేంద్ర యాదవ్,జావెద్ అలీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, ఎల్‌జేపీ నేత అరుణ్ భారతి, డీఎంకే నేత పి.విల్సన్, ఆప్ ఎం సంజయ్ సింగ్, జేడీయూ నేత రాజీవ్ సింగ్, సంజయ్ ఝూ తదితరులు పాల్గొన్నారు. టీఎంసీ నుంచి ఎవరూ హాజరుకాలేదు. అఖిలపక్ష సమావేశానంతరం కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సమావేశంలో అన్ని పార్టీలు చురుకుగా పాల్గొన్నాయని, ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధం, భారత్‌పై దాని ప్రభావంపై సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్రంగా, సంపూర్ణంగా స్పందించిందని, విపక్షాలందరి ప్రశ్నలన్నింటికీ సంతృప్తికరంగా సమాధానాలి చ్చిందని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని సమర్థవంతగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వానికి మద్దతుగా నిలబడతామని విపక్ష పార్టీలు హామీనిచ్చాయని చెప్పారు. 'ప్రస్తుత సంక్షోభ సమయంలో పరిస్థితికి అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే చర్యలకు సమష్టిగా మద్దతు ఇస్తామని విపక్షాలు తెలిపాయి' అని రిజిజు వివరించారు. కాగా, దేశంలో ఇంధన భద్రత స్థిరంగా, దేశ ఇంధన అవసరాలకు సరిపడా ఉందని అఖిలపక్ష సమావేశంలో ప్రభుత్వం పేర్కొన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సరకు కోసం అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవడంతో పాటు వివిధ దేశాలతో సంప్రదింపులు సాగిస్తున్నామని, నిరంతరాయ ఇంధన సరఫరాకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పేర్కొన్నాయి. ఎల్‌జీపీ లభ్యత, హోర్ముజ్ జలసంధి మీదుగా షిప్‌మెంట్‌పై సమావేశంలో విపక్షాల ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పరిస్థితి అదుపులోనే ఉందని, మరో నాలుగైదు రోజుల్లో నాలుగు నౌకలు పోర్టుకు చేరుకుంటాయని ప్రభుత్వం తెలిపింది. ఎలాంటి ఇంధన కొరత లేదని, తగినన్ని నిల్వలు ఉన్నాయని వివరించింది. అఖిలపక్షానికి హాజరైన అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, విపక్షాలతో ఏ సమయంలోనైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది. దేశ ప్రజల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విపక్షాలతో చర్చలకు తలుపులు తెరిచే ఉంటాయని రాజ్‌నాథ్ అఖిలపక్ష సమావేశంలో పేర్కొన్నారు. యుద్ధంతో తలెత్తిన పరిణామాలు, ఇంధన భద్రతపై ఆందోళనలు, ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను విదేశాంగ కార్యదర్శి మిస్రీ అఖిల పక్ష నేతలకు వివరించారు. మొత్తం మీద.. పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, దేశీయంగా ప్రజల ఆందోళనలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందనే సందేశాన్ని అఖిలపక్ష సమావేశం ఇచ్చింది.

# రాష్ట్రంలో పెట్రోల్, గ్యాస్ కొరత లేదు

(మొదటి పేజీ తరువాయి)

రెగ్యులర్‌గా కొనుగోలు చేసే దాని కంటే, ఎక్కువగా కొని నిల్వ చేయవద్దని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. బంకుల వద్దకు వచ్చే చివరి వాహనదా దారునికి కూడా పెట్రోల్, గ్యాస్ దొరుకుతుందనే భరోసా కల్పించాలని అధికారులు, ఏజెన్సీ లను ఆదేశించారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచుటకు రెగ్యులర్ గా ప్రెస్ బ్రీఫింగ్స్ ఇవ్వాలని సూచించారు. బ్లాక్ మార్కెట్ చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. పెట్రోల్, గ్యాస్ ఏజెన్సీ లకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు. రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, కమిషనర్ కర్ణన్, పోలీసు కమిషనర్లు సజ్జనార్, సుధీర్ బాబు, ఆయిల్ కంపెనీల ఏజెన్సీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.


# పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం

**హైదరాబాద్,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. శాసనసభలో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్ధిదారులు స్వాధీనం చేసుకోలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్దిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్దిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 99 రోజుల ప్రణాళికలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు కేటాయిస్తామని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిలో ఎన్ని పూర్తయ్యాయి? ఇంకా ఎన్ని పూర్తి కావాల్సి ఉందనే దానిపై తమ వద్ద సమాచారం ఉందన్నారు. ఎమ్మెల్యే కె. వెంకటరమణా రెడ్డి జోక్యం చేసుకుంటూ.. ఇందిరమ్మ ఇల్లు మంచి పథకమన్నారు. వీటి వల్ల పేదలకు లబ్ది జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కట్టిన డబుల్ బెడ్ రూం ఇల్లు నాసిరకంగా ఉండడంతో శిథిలావస్థకు చేరాయని విమర్శించారు. ఇప్పటికే పూర్తయి ఎవరికి కేటాయించని డబుల్ బెడ్ రూం ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి జోక్యం లేకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించారని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. జాయింట్ ఫ్యామిలీని రీ ఎంక్వైరీ చేసి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బ్జడెట్‌లో రూ. 5 వేల కోట్లు కేటాయించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇంకా పూర్తి కాని వాటికే ఈ రూ.5 వేల కోట్లు సరిపోవని చెప్పారు. వచ్చే ఏడాది కేటాయించిన ఇళ్లకు నిధులు ఎలా ఇస్తారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇంతలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని.. పల్లా రాజేశ్వర్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి గుడ్‌బై

**జగిత్యాల,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడానికే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆయన తన నిర్ణయాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా లేరు. ఈ క్రమంలో రాజీనామాపై మరోసారి స్పందించారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణ కాంగ్రెస్ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న సంతోషం లేకుండా చేశారని మండిపడ్డారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాలుగు పేజీల రాజీనామా లేఖను కార్యకర్తల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తానంటూ శపథం చేశారు. తనను నమ్ముకున్న అనుచరులకి పదవులు రాకపోతే పార్టీలో కొనసాగడం అవసరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ న్యాయవాదుల నియామకంలోనూ తాను న్యాయవాదిని అయినా పట్టించు కోలేదన్నారు. గత పదేళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలని హింసించి కొట్టించినవారిని గద్దెనెక్కిస్తే ఎలా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం మాది అన్న ఫీలింగ్ మావారికి లేదని.. గాంధీభవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యే ఉంటే సమావేశంలో ఎలా పాల్గొంటారన్నారు. మీనాక్షి నటరాజన్ ఎనభై శాతం సీట్లు నాకే ఇస్తామని మాట ఇచ్చారు.. ఆ మాట పట్టించుకోలేదు. నాకు టికెట్లు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎలా చెబుతాడు. పదవులు కావాలనుకుంటే నేను బీఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని. పీసీసీ అధ్యక్షు డు కావాల్సి నోడిని నా హక్కుల కొసం పోరాటం చేసే పరిస్థితి వచ్చింది. జీవన్ రెడ్డి అణగదొ క్కాలన్నదే మీ ఆలోచన. చంద్రబాబు, కేసీఆర్‌ల మీద పోరాటం చేశాను.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీద పోరాటం చేస్తాను. అడుగులకి మడుగులు ఒత్తేటోళ్ళే మీకు కావాలా? రాహుల్ గాంధీ ఆలోచ నలకు అనుగుణంగా నడిచే వాణ్ని అణగదొక్కారు. బతకవచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం సపహాదారుడా? పోచారం ఇప్పటివరకు ఏం సలహాలు ఇచ్చాడని సీనియర్ నేత జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల అంశంలో రాహుల్ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ప్రవర్తిస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. హైకమాండ్ తీరు, పార్టీలోకి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తీసుకున్న కారణంగానే మనస్తాపంతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీవి డైవర్షన్ పాలిటిక్స్



(మొదటి పేజీ తరువాయి)

యంత్రాంగం అన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో ఉన్నా.. బ్యాంక్ ద్వారా అధికారికంగా నిధులు బదిలీ చేసిన ఫార్ములా-ఈ అంశం మీద మాత్రమే కేసు పెట్టగలిగారని తెలిపారు. ఈ ఏసీబీ ఛార్జ్‌షీట్ రేవంత్ ప్రభుత్వం ఎంత నిస్పృహలో ఉందో చూపించడమే కాకుండా, మా హయాంలో జరిగిన మచ్చలేని పాలనకు సర్టిఫికేట్ లాంటిదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని ఈ ఛార్జ్‌షీట్ ద్వారా స్పష్టం అవుతోందని కేటీఆర్ తెలిపారు. కేవలం అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని స్పష్టం చేశారు. ఫార్ములా-ఈ రేస్ ద్వారా హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ఉపయోగించిన ?49 కోట్ల బ్యాంక్-టు-బ్యాంక్ నిధుల బదిలీని కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ అంటుందా? అని ప్రశ్నించారు. స్కాంగ్రెస్ నాయకులారా.. రండి చూసుకుందామని సవాలు విసిరారు.

# ఇరాన్‌పై యుద్ధం గెలిచాం

(మొదటి పేజీ తరువాయి)

కూడా ట్రంప్ పేర్కొన్నారు. 'ఇరాన్‌తో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయి. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇప్పటికే వారి నౌకాదళం, వైమానిక దళం పూర్తిగా ధ్వంసమవడం సహా రాడార్ వ్యవస్థలు కూడా దెబ్బతిన్నాయి. అమెరికా విమానాలు టెహ్రాన్ మీదుగా చక్కర్లు కొడుతున్నాయి. ఒకవేళ చర్చలు విఫలమైతే.. అమెరికా ఏదైనా చేయగలదు' అని ట్రంప్ చెప్పారు. మరోవైపు ఇరాన్.. అమెరికాకు హోర్ముజ్ జలసంధికి సంబంధించి ఓ పెద్ద గిఫ్ట్ ఇచ్చిందని ట్రంప్ తెలిపారు. అయితే.. ఆ బహుమతి ఏంటనే వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. అది చాలా విలువైన గిఫ్ట్ అని చెప్పుకొచ్చారు. అయితే.. ట్రంప్ వ్యాఖ్యాలను పూర్తిగా తోసిపుచ్చింది ఇరాన్. అమెరికాతో ఇప్పటివరకు ఎలాంటి ప్రత్యక్ష చర్చలు జరగలేదని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. పాకిస్థాన్, ఈజిప్ట్, టర్కీ వంటి దేశాలతో కలిసి ఇరాన్.. అమెరికాతో మధ్య మధ్యవర్తిత్వం వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పాక్ సైన్యాధిపతి అసిమ్ మునీర్ ఇటీవల అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడినట్టు పాక్ మీడియా సంస్థలు వెల్లడించినట్టు సమాచారం. మరోవైపు.. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్.. ఇరాన్‌పై దాడులను కొనసాగించాలని ట్రంప్‌ను కోరినట్టు న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో రాసుకొచ్చింది. యుద్ధానికి ట్రంప్ 5 రోజుల విరామం ప్రకటించినప్పటికీ.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగుతున్నాయి. సౌదీ అరేబియా బాలిస్టిక్ క్షిపణి ఇరాన్‌కు చెందిన 6 డ్రోన్‌లను కూల్చివేసింది. తూర్పు ప్రావిన్సులో తమ వాయు రక్షణ వ్యవస్థ ఒక బాలిస్టిక్ క్షిపణిని అడ్డుకుని ధ్వంసం చేసిందని సౌదీ రక్షణ శాఖ తెలిపింది. ఆ వివరాల ప్రకారం.. అదే ప్రాంతంలో కనీసం 6 డ్రోన్‌లను కూల్చివేసినట్టు సమాచారం. ఇజ్రాయెల్, కువైట్ దేశాలపైనా ఇరాన్ డ్రోన్ల దాడి కొనసాగిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా తెలుస్తోంది.

# కవిత పార్టీకి ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

# ఆశావర్కర్ల జీతాలపై హామీ మరిచారా?

**హైదరాబాద్,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల సందర్భంగా ఓట్లు దండుకోవడం కోసం అలవిమాలిన హామీలు ఇచ్చి ఇప్పుడు మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ వేదికగా సర్కారుపై నిప్పులు చెరిగారు. ఆశావర్కర్లకు రూ.18 వేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాడు తన ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్నదని ఆయన గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ తన మానిఫెస్టోలో పేర్కొన్న మేరకు ఆశా వర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి ఇస్తుందని ప్రశ్నించారు. గత వారం రోజులుగా ఆశా వర్కర్లు ధర్నా చేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం వారికి రూ.18 వేల కనీస వేతనం ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్‌ను కూడా బంద్ చేశారని విమర్శించారు. దాంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు 20 శాతం తగ్గాయని చెప్పారు. దీనిపై ప్రభుత్వ చర్యలు ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్‌ను ఎప్పటి నుంచి తిరిగి ప్రారంభిస్తారో చెప్పాలని నిలదీశారు.

# రాష్ట్రంలో పెట్రోలు,డీజిల్ కొరత లేదు

**హైదరాబాద్,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయిల్ సంస్థల వద్ద సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయంటూ.. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని కొన్ని శక్తులు కుట్ర చేస్తున్నాయని, ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వాహనదారులు రోజువారీ అవసరాల మేరకు.. పెట్రోలు, డీజిల్‌ను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వస్తున్న పుకార్లపై ఆయన స్పందిస్తూ.. 'అమెరికా, ఇజ్రాయిల్ ? ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడిందంటూ సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదు. ఇండియన్ ఆయిల్, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్ వంటి అన్ని పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీల వద్ద అవసరమైనంత స్టాక్ అందుబాటులో ఉంది. పెట్రోలు, డీజిల్ సరఫరాలోనూ లోపం లేదు. రాష్ట్ర అవసరాలకు సరిపడా పెట్రోలు, డీజిల్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదే విషయాన్ని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోషియేషన్ కూడా స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మి చాలా మంది పెట్రోలు బంకుల వద్దకు పరుగులు తీస్తూ అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల ఒక్కసారిగా డిమాండ్ పెరగడంతో కొన్ని పెట్రోలు బంకుల్లో తాత్కాలికంగా కొరత ఏర్పడుతోంది. ఇదే అదనుగా కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ దందాకు పాల్పడే ప్రమాదం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులను నమ్మొద్దని ప్రజలకు విజ&ఝప్తి చేస్తున్నా' అని అన్నారు.

# పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలకు కేసు

**హైదరాబాద్,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ మారలేదన్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బుధవారం నోటీసులు జారీ చేసింది. అలాగే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సైతం కోర్టు నోటీసులు ఇచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని ఇటీవల అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో స్పీకర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరిగింది. దాంతో కౌంటర్ దాఖలు చేయాలంటూ ఎమ్మెల్యేలతోపాటు స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. నోటీసులు జారీ చేసిన జాబితాలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికేపూడి గాంధీ, కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్ రావు ఉన్నారు. ఏప్రిల్ 16వ తేదీ ఈ కేసు విచారణను వాయిదా వేసింది.

# 28న ఎపి అసెంబ్లీ ప్రత్యేక సమావేశం




**అమరావతి,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 28వ తేదీన ఏపీ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల అయింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేశారు. 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయనుంది. అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేలకోట్లు, హడ్కో ద్వారా మరో రూ.11 వేలకోట్లు సమకూరుస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. అమరావతితో అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల ఐకానిక్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, ప్రజలు పైకి వెళ్లి నగరం మొత్తాన్ని చూడవచ్చని తెలిపారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాలలో మహిళలపై దురాగతాలు

# చట్టాలపై అవగాహన సదస్సు విజయవంతం..

**హనుమకొండ : మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), లో నాడు అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఆధ్వర్యంలో మహిళలపై దురాగతాలు – మహిళా చట్టాలు అనే అంశం పై అవగాహనా కార్యక్రమం నిర్వహింపబడింది.కార్యక్రమ అధ్యక్షులు ఆచార్య జి.శ్రీనివాస్ అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని కళాశాలలో అమ్మాయిలకు ఎలాంటి ఫిర్యాదులున్నా ×జజ కమిటీకి కాని , డిసిప్లినరీ కమిటీ కాని ఫిర్యాదు చేయాలని, మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ముఖ్య అతిథి శ్రీమతి పారిజాతం,సీనియర్ సూపరింటెండెంట్ ,జిల్లా న్యాయస్థానం,వరంగల్ గారు మహిళలపై జరిగే దురాగతాలు, వాటిని ఎదుర్కోవడానికి ఉన్న చట్టాలు,స్టాకింగ్, ఓవరిజం,యాసిడ్ దాడులు,




గృహహింస,వరకట్న నిరోధ చట్టం, మానవ అక్రమ రవాణా,పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు,పోక్సో చట్టం,శిక్షలు వివరించారు.అమ్మాయిల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన కలిగివుండాలని, వాటిని దుర్వినియోగం చేయరాదని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అమ్మాయిలు ఫోన్లు దూరం పెట్టి చదువుకోవాలని సూచన ఇచ్చారు.





ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి కె. రజినీలత, ఐసిసి కమిటీ కన్వీనర్ డాక్టర్ ఎం.సమత , ఐసిసి కమిటీ సభ్యులు ఆచార్య ఇ.కోమల, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ పి.పల్లవి, డాక్టర్ వి.ఉమాదేవి అధ్యాపకులు ఆచార్య పి.గౌరి, డా.బి.కవిత, వి.గాయత్రి, డాక్టర్ టి.సుమతి, డాక్టర్ ప్రసూన, డా.నాగమణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకతీయ కళాశాల ఆంగ్ల ఆచార్యుడు

# డా. రమేష్ చంద్ర శ్రీకాంత్‌కు పిహెచ్.డి. పట్టా

**హనుమకొండ : మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ డిగ్రీ & పిజి కళాశాల (అటానమస్), హనుమకొండ, వరంగల్ యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు, ఆంగ్ల సహాయ ఆచార్యులు డా. ఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు. ఆయన "గాబ్రియేల్ గార్సియా మార్క్వెజ్ మరియు సల్మాన్ రష్దీల ఎంపిక చేసిన నవలలలో మ్యాజిక్ రియలిజం" అనే శీర్షికతో సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి గాను, 17 మార్చి 2026న వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఆంగ్లంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి.) పట్టాను విజయవంతంగా పొందారు.ఈ పరిశోధన కాకతీయ విశ్వవిద్యాలయం, ఆంగ్ల విభాగం, ప్రొఫెసర్ మాడభూషి రాజగోపాలాచారి (రిటైర్డ్) గారి పర్యవేక్షణలో జరిగింది.ప్రొఫెసర్ జి. శ్రీనివాస్, ప్రిన్సిపాల్, శ్రీమతి. వైస్ ప్రిన్సిపాల్ కె. రజనీలత, వైస్



ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.రాజశేఖర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎ. శ్రీనాథ్, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ శివ నాగ శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ వెంకన్న, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ జె.చిన్న, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ ఎం. రవికుమార్, ఆటోనమౌస్ సెక్రటరీ డాక్టర్ పి.దినకర్, డాక్టర్ అనిల్ కుమార్, టిఎస్‌కెసి ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్,ప్రొఫెసర్ ఆదెపు రమణ, డాక్టర్ స్వామి, డాక్టర్ శశికాంత్, ఎన్‌సిసి అధికా రి శ్రీ రాజేందర్ అసోసియేట్ ప్రొఫెసర్లు,



డాక్టర్ ఎండి యాకుబ్, డాక్టర్ డి.సమ్మయ్య, డాక్టర్ జి. మహేందర్, శ్రీమతి కిరణ్మయి, ఏ ఓ శ్రీమతి స్వరూప రాణి, సూపరింటెండెంట్ ప్రదీప మేడమ్, సీనియర్ సహాయకులు , రాజిత మేడమ్ , ఎమ్ డి అమ్జాద్ , షాహీన్ సుల్తానా ఇతర బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు ఈ గణనీయమైన విద్యావిషయక విజయాన్ని సాధించిన డాక్టర్ ఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.

# శ్రీరామనవమి వేళ భద్రాచలానికి ప్రత్యేక బస్సుల సౌకర్యం

**- డిపో మేనేజర్ మేడా శివప్రసాద్**

**- భక్తుల రాకపోకలకు 30 ప్రత్యేక సర్వీసులు మహాలక్ష్మి పథకం వర్తింపు**

**- సీతారాముల కల్యాణోత్సవానికి భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామస్వామి వారి కల్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం ఖమ్మం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తుల రాకపోకలను సులభతరం చేయడానికి ఖమ్మం డిపో నుంచి భద్రాచలానికి 30 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు డిపో మేనేజర్ మేడా శివప్రసాద్ తెలిపారు.మార్చి 26, 27 తేదీల్లో ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. ముఖ్యంగా 26వ తేదీ మధ్యాహ్నం నుంచి 27వ తేదీ అర్ధరాత్రి వరకు నిరంతరం ఈ బస్సులు రాకపోకలు సాగిస్తూ భక్తులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పిస్తాయని ఆయన వివరించారు. భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని సమయానుకూలంగా మరిన్ని సర్వీసులు కూడా అందుబాటులోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహాలక్ష్మి పథకం" ఈ ప్రత్యేక బస్సు సర్వీసుల్లో కూడా వర్తిస్తుందని, మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పొందవచ్చని ఆయన స్పష్టం చేశారు. శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా భద్రాచలం వైపు భారీగా భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. భక్తులు ముందుగానే తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకుని ఈ ప్రత్యేక బస్సు సర్వీసులను వినియోగించుకోవాలని కోరారు. భక్తి భావంతో శ్రీరాముని దర్శనానికి వెళ్లే ప్రతి యాత్రికుడికి ఈ ప్రత్యేక బస్సులు ఒక వరంగా నిలుస్తూ, సౌకర్యవంతమైన ప్రయాణంతో పండుగ ఆనందాన్ని రెట్టింపు చేయనున్నాయి.



# బెజ్జంకి జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి....

**బెజ్జంకి,మార్చి25(పీసీడబ్ల్యూ న్యూస్):** బెజ్జంకి శ్రీ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆలయ ధర్మకర్తలను కోరారు. ఆలయంలో ప్రతియేటా చైత్ర శుద్ధసప్తమి నుంచి చైత్ర బహుళ సప్తమి వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలన్నారు. ఏకశిలతో నిర్మితమైన ఈ ఆలయానికి ఎంతో ప్రాశస్యత ఉందని, కోరికలు తీర్చే ఇలవేల్పుగా భావిస్తూ భక్తులు ఈ జాతరకు కరీంనగర్, సిద్ధిపేట, హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల నుంచే కాకుండా నాగపూర్, నాందేడ్, గుల్బర్గా, ముంబాయి వంటి దూర ప్రదేశాల నుంచి భారీగా తరలి వస్తుంటారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.విజయవంతంగా జాతర నిర్వహించేందుకు అందరూ తమవంతు సహకారం అందించాలని కోరారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్



కవ్వంపల్లి ఆకాంక్షించారు. అంతకు ముందు ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్ పూజారి,ధర్మకర్తలతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించారు. స్వామివారి కళ్యాణం, శకటోత్సవం, రథోత్సవాలకు హాజరు కావల్సిందిగా వారు ఎమ్మెల్యేను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఆలయ పూజారి శేష మధుసూదనచారి, ధర్మకర్తలు బెజుగాం ప్రసాద్, గుబిరే చంద్రం, పొట్లపల్లి ప్రభాకర్, బోనాల మల్లేశం, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, పురుమ నారాయణరెడ్డి, ఐలేని మహేందర్ రెడ్డి, బుట్ల చంద్రప్రకాశ్, ఇస్కిల్లా ఐలయ్య, బోనగిరి శ్రీనివాస్, కొండ్ల ప్రకాష్, జంగిటి శంకర్, దొమ్మాటి శ్రీహరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ర్. మ్యాపింగ్ ప్రక్రియకు సహకారం అందించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ములుగు జిల్లా,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.బుదవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ములుగు నియోజకవర్గంకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 72.47 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయాలంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇప్పటివరకు జాబితాలను అందించని రాజకీయ పార్టీల ప్రతినిధులు తక్షణమే అందించాలని ఆదేశించారు.అలాగే ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రాజకీయ పార్టీలు పాల్గొనాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, ఎన్నికల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్ సలీం, డి టి నితీష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాల మంజూరు వేగవంతం చేయాలి

- **అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలి**
- **జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ :: దివాకర టిఎస్.**



**ములుగు జిల్లా,మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాల మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్ సంబంధిత బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ దివాకర టిఎస్ ఐటీడీఏ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకు అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ పిఓ దివాకర టిఎస్ వివిధ ప్రభుత్వ పథకాలకు మంజూరైన రుణాల పురోగతిని సమీక్షించారు.వ్యవసాయం, విద్య, స్వయం ఉపాధి రంగాలకు బ్యాంకర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, జాప్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందజేయాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల రుణాలు బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రుణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడి ఉన్న బ్యాంకులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు.జిల్లా ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకంగా ఉంటుందని సామాన్య ప్రజలకు, రైతులకు బ్యాంకులు అండగా తోడ్పాటును అందించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, ఎస్ డి సి ప్రతాప్, డి డి జనార్దన్, ఎస్ ఓ రాజ్ కుమార్, వివిధ బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ ప్రాథమిక పాఠశాలలో టీజీ సెట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం....







**మల్లంపల్లి మండల ప్రతినిధి,మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్న విడుదలైన టీజీ సెట్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన శ్రీనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వారి విజయాన్ని గ్రామస్తులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు.అలాగే విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల కృషి వల్ల గ్రామంలోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల మల్లేష్ మాట్లాడుతూ, గ్రామంలోని విద్యార్థులు చదువులో మరింత కృషి చేసి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి పెద్ద పెద్ద స్థానాలను అలంకరించాలని ఆకాంక్షించారు. గ్రామ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, విద్యార్థులు మంచి భవిష్యత్తు సాధించేందుకు గ్రామస్తులంతా సహకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో దొంతురాల రవీందర్, బైకాని మహేందర్ యాదవ్, ఎర్రం కృష్ణ రెడ్డి, బిలవత్ రమేష్, నక్క శంకర్, నక్క సునీల్, తోగారు శివ, భూక్యా చందు తదితరులు పాల్గొన్నారు.

## 61వ డివిజన్లో అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన..



**కరీంనగర్ టౌన్ మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 61వ డివిజన్ కాశ్మీర్ గడ్డ సంతోష్ నగర్ సెక్టార్ లోని అంగన్వాడి కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య మహిళ అన్నప్రాసన కార్యక్రమానికి 61వ డివిజన్ కార్పొరేటర్ ఆతిఫ్ ఆతిన ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన గావించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆతిన మాట్లాడుతూ డివిజన్లోని గర్భిణీలు బాలింతలు ప్రభుత్వం ద్వారా వచ్చే పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. తల్లిపాలు శ్రేయస్కరమని పుట్టిన చిన్నారికి ముర్రుపాలు పట్టించాలన్నారు. డివిజన్లోని పలువురు తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త హసీనా సుల్తానా, ఆర్పి అస్ర్త, ఏఎన్ఎం సంతోషి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజులలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్



**గంగాధర మార్చి 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు ఎమ్మార్వో మేడం అంబాటి రజిత ఆధ్వర్యంలో ఇది భారత ఎన్నికల సంఘం (ఈసీఐ ) ఓటర్ల జాబితాను నవీకరించడానికి (అప్డేట్ చేయడానికి) చేపట్టే ఒక ప్రక్రియ. దీని ద్వారా అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం, తప్పులను సరిదిద్దడం, మరియు మరణించిన వారి పేర్లను తొలగించడం వంటి ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరములో బూత్ లెవెల్ అధికారులు మరియు బూత్ లెవెల్ పర్యవేక్షకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమములో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రెనర్స్ చే ఓటర్ జాబితా సవరణ అంశాలపై శిక్షణను ఇవ్వడం జరిగినది... ఈ కార్యక్రమం లో తహసీల్దార్ అంబాటి రజిత , ఎంపీడీఓ దమ్మని రాము , డీటీ మేడం మరియు తీఅ లు, అల్మట్ మాస్టర్ ట్రేనర్స్ శ్యామ్ కుమార్, అనిల్ రెడ్డి, ఎశ్రీశీ లు, జీపీవోలు పాల్గొన్నారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శి పత్తే హమాద్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన టిఎం హెచ్ డి రాష్ట అధ్యక్షులు డాకర్ కొరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం, ప్రతినిధి మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ కామేపల్లి మండలం పాత లింగాల గ్రామానికి చెందిన నూతనంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పత్తే హమాద్ ను బుధవారం తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలవాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడుగా ప్రజా సమస్యలపై నిరంతరం పరిష్కార దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు పత్తె హమాద్ పార్టీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు

# పంచాయతీరాజ్ రోడ్లకు నిధులు విడుదల చేస్తాం...

### - ఎమ్మెల్యే కవ్వంపల్లికి మంత్రి సీతక్క హామీ..

**తిమ్మాపూర్,మార్చి25(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన పంచాయతీ రాజ్ రోడ్లకు సత్వరమే నిధులు విడుదల చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చెప్పారు. బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఆరు మండలాలకు చెందిన సర్పంచులు,పార్టీ నాయకులు అసెంబ్లీలోని చాంబర్ లో వినతిపత్రం అందజేయగా, ఈ మేరకు ఆమె వారికి హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధిశాఖల ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి నిధులు విడుదల చేయడమే కాకుండా భవిష్యత్తులు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయిస్తామన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో సుమారు 30.44 కోట్ల రూపాయల విలువ చేసే పనులకు చేపట్టడం జరిగిందని, అయితే నిధులు విడుదల కాకపోవడం వల్ల పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయని, దీంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారని, వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని మంత్రిని వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క నిధుల విడుదలకు హామీ ఇచ్చారు. **గన్నేరువరం మండల పరిషత్ భవన నిర్మాణానికి హామీ** నూతనంగా ఏర్పాటైన గన్నేరువరం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి మంత్రి సీతక్క హామ ఇచ్చారు. మండల పరిషత్ కార్యాలయాన్ని కొనసాగిస్తున్న అద్దె భవనంలో సౌకర్యాలు





లేక ఇక్కట్లు గురవుతున్నామని మంత్రి దృష్టికి తీసుకు రాగా, ఆమె సానుకూలంగా స్పందిస్తూ గన్నేరువరం మండల పరిషత్ కార్యాలయానికి త్వరలోనే నూతన కార్యాలయం నిర్మిస్తామని ఆమె హామీ ఇచ్చారు. **పచ్చునూరు మండలం ఏర్పాటును పరిశీలిస్తాం** పచ్చునూరును మండలంగా ఏర్పాటు చేయాలని ఆ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సీతక్కను కోరారు. మానకొండూర్ మండలం పరిధిలోని పచ్చునూరు గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని చాలా ఏళ్లుగా ప్రభుత్వాలను కోరుతూనే ఉన్నామని, ఇప్పటికైనా పచ్చునూరును మండలంగా ఏర్పాటు చేయాలని, నూతనంగా ఏర్పాటు చేయనున్న మండలాల జాబితాలో పచ్చునూరు కూడా చోటు కల్పించాలని వారు కోరగా, మంత్రి పచ్చునూరును మండలంగా ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని చెప్పారు. మంత్రి సీతక్కను కలిసిన బృందంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం, మానకొండూర్ మండలాల పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డడి, నందగిరి రవీంద్రచారి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య,శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు ఆకుల సత్యం, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, మన్మోహన్ రావు, ఆర్.తిరుమల్ రెడ్డి, గొల్లెన కొమురయ్య,బుర్ర శ్రీధర్, రెడ్డిగాని రాజు, మాతంగి అనిల్, ఆర్.రాజమల్లయ్య తదితరులు ఉన్నారు.

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలి

### • కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దళిత క్రైస్తవుల ఎస్సి హోదా ఉండదు అంటూ తాజాగా వెలువడించిన సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించాలని కేవిపిఎస్ జిల్లా కమిటీ పేర్కొన్నది ఈ మేరకు మంగళవారం కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగస్ఫూర్తికి అనుకూలంగా లేదన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, ఆర్టికల్ 25లను నేరుగా ఉల్లంఘిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కూడా న్యాయ స్థానాల ద్వారా మైనార్టీలపై కక్ష తీర్చుకుంటుందని అన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం ఆధారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతోంది. అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలో, ఒక వ్యక్తి మత మార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరిస్తుందన్నారు. మత స్వేచ్ఛను ఆధ్యాత్మికం అయితే కులం సామాజిక సమస్య అన్నారు. కుల హక్కులతో అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. కేంద్రం మౌనం వహించకూడదని క్రైస్తవం, ఇస్లాం, బౌద్ధం వంటి మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగా ఎదుర్కొనే కుల వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు. సుప్రీంకోర్టు ఈ తీర్పును పున:సమీక్షించాలని, కేంద్రం రివ్యూ పిటీషన్ వేయాలని కేవిపిఎస్ కోరింది. ఇది దేశంలో ఉన్న కఠిన సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ తీర్పు వల్ల



క్రైస్తవం, ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన పౌరులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఎస్‌సి/ఎస్‌టి అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు వారికి అందకపోవడం, వారి భద్రతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ఇక ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిటీ నివేదిక ఇంకా వెలువడకపోవడం సరికాదన్నారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని, ఇది ఒక పెద్దస్థాయి కుట్రగా చేస్తుందన్నారు. ఈ తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపే అంశంగా మారిందన్నారు. అణగారిన వర్గాల హక్కులను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అవసరమైతే న్యాయపరమైన మార్గాల్లో ఈ తీర్పును సవాలు చేయాలని మనోహర్ డిమాండ్ చేశారు.

## గంగాధర: కాపర్ వైర్ దొంగల పట్టివేత



**గంగాధర మార్చి 25(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజు ఉదయం గంగాధర శ రోడ్ లో ఎస్ ఐ. వంశీకృష్ణ ఆధ్వర్యంలో వాహనాల తనికి చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్ పైన రెండు సంచులను పట్టుకొని పోలీసుల ను చూసి పారిపోతుండగా వారిని పట్టుకొని వారి దగ్గర ఉన్న సంచులను తెరిచి చూడగా అందులో కాపర్ వైర్ ఉంది. అనుమానంతో వారిని విచారించగా అందులో ఒకరి పేరు యాదాద్రి భువనగిరి జిల్లాకి చెందిన గోగుల కృష్ణ ప్రస్తుతం బూరుగుపల్లి లో నివాసం ఉంటున్నాడు, మరియు మరొక వ్యక్తి మానుపాటి హరీశ్ తీ/శీ బూరుగుపల్లి అను వారు ఇద్దరూ స్నేహితులు ,కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ మద్యం అలవాటు కారణంగా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. గత ఒక సంవత్సర కాలంగా ఇద్దరూ కలిసి కరీంనగర్ జిల్లా పరిధిలోని చొప్పదండి, రామడుగు, గంగాధర మండలంలోని కోట్ల నర్సింహులపల్లి గ్రామం మరియు జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల శివార్లలో కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు చేస్తూ వచ్చారు. నిందితులు రాత్రి సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి అందులోని కాపర్ వైరు దొంగిలించి దాచిపెట్టేవారు. ఈ క్రమంలో మొత్తం ఆరు ట్రాన్స్‌ఫార్మర్ల నుండి కాపర్ వైరు అపహరించినట్లు ఒప్పుకున్నారు. అదేవిధంగా 25-01-2026న గంగాధర మండలం పోతుగంటిపల్లి గ్రామంలో ఒక ఇంటికి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించి రూ. 8,000 నగదు దొంగిలించినట్లు కూడా విచారణలో వెల్లడైంది. దొంగిలించిన కాపర్ వైరు అమ్మకానికి కరీంనగర్‌కు వెళ్తుండగా గంగాధర క్రాస్ రోడ్ వద్ద పోలీసులు వారిని అనుమానాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి రెండు సంచులలో దాచిన కాపర్ వైరు మరియు దొంగతనానికి సంబంధించిన రూ. 2,000 నగదుమరియు దొంగతనానికి ఉపయోగించిన బైక్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. స్వాధీనం చేసిన కాపర్ వైరు మొత్తం సుమారు 15 కిలోలకుపైగా ఉన్నట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్‌కు తరలించగా, మరిన్ని కేసులపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ వెల్లడించారు.

## ఖదివ్యాంగులను ఆదుకోవాలి

- దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య విజ్ఞప్తి
- మంత్రి తుమ్మల తనయుడు యుగేందర్‌కి వినతి



**ఖమ్మం, ప్రతినిధి మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివ్యాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని ఖమ్మం జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంచం ఉప్పలయ్య విజ్ఞప్తి చేశారు. ఉప్పలయ్య ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు యుగేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. దివ్యంగులకు ఖమ్మం జిల్లాలో గత 15 సంవత్సరముల నుండి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ లో సైకిల్, స్కూటర్ స్టాండ్ పార్కింగ్ ను "పట్టణ దివ్యంగుల సమైక్య" ఆధ్వర్యంలో నడుస్తుందని, ఈ పార్కింగ్ మీద 15 మంది దివ్యాంగల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని, ఈ సైకిల్ స్టాండ్ ను టెండర్ ద్వారా వికలాంగులకు ప్రైవేట్ ఏజెన్సీ వారికీ ఇవ్వటం జరిగిందని,సైకిల్ స్టాండ్ లో పనిచేస్తున్న దివ్యాంగులకు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . దివ్యాంగుల కుటుంబాలు పిల్లలు రోడ్డుమీద పడకుండా ఆదుకోవాలని, దీనిలో పనిచేసే చాలామంది దివ్యాంగులకు ఇల్లు కూడా లేక, కిరాయి ఇంట్లో ఉంటున్నారని , ప్రభుత్వ హాస్పిటల్ లో సైకిల్ స్టాండ్ ను దివ్యంగులకు ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దివ్యంగుల ఆత్మీయ భవనం, మహిళలకు హాస్టల్ ఏర్పాటు చేయాలనీ, 10 సంత్సరాలుగా పెండింగ్ లో ఉన్న దివ్యంగుల బ్యాక్ లాగ్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ఇవ్వాల్ని కొరారు. దోతుల చైతన్య , కృష్ణయ్య, గండమల్ల అనంతలక్ష్మి , కాకటి భద్రకాళి , మార్తమ్మ , జాన్ బి , నయీమ్ , అరుణ్ కుమార్ , తన్నేరు వెంకన్న , కోటి , భద్రం పాల్గొన్నారున్నారు.

# సీడు మక్కలు వెంటనే కొనుగోలు చేపట్టాలి

**● కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం**

**● బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్**



**చిట్యాల మార్చి 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని రైతులకు ఇచ్చినటువంటి చాందిని మక్కా సీడ్ యజమానులు వెంటనే కొనుగోలు చేపట్టాలని బుర్ర వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు చిట్యాల మండలం ఏలేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన రైతులకు సీడు మక్క యజమానులు మంచిగా దిగుబడి వస్తదని 50 మందికి నమ్మబలికి 30 ఎకరాలలో సీడుమక్క వేయడం జరిగింది కోత కోసే సమయంలో మాకు సంబంధం లేదని సిడ్ యజమానులు చేతులెత్తేయడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు.రైతులు ఆరుగాలం పండించిన పంటను కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నాచాందిని సీడ్ యజమానులు క్వింటా కు 3200 రూపాయలు చెల్లిస్తామనిరైతులకు రాసిచ్చిన బాండ్ల ప్రకారంగా రైతు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు వెంటనే డబ్బులు అందజేయాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బుర్ర వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడారి అశోక్. రైతులు కాశిరెడ్డి తిరుపతి రెడ్డి. రమాకాంత్ రెడ్డి. కనుకుల జగన్ ,కనుకుల మహిపాల్ శీను రైతులు పాల్గొన్నారు

# కల్లూరులో భూవివాదాల పరిష్కారానికి సమగ్ర సమీక్ష

**● అటవీ, రెవెన్యూ శాఖలకు**

**సబ్ కలెక్టర్ కీలక దిశానిర్దేశం**

**● నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కారం లక్ష్యం**



**కల్లూరు, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమగ్ర సమీక్ష సమావేశాన్ని తన కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలో వివిధ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న భూవివాదాలపై సవివరంగా చర్చలు జరిపారు. ప్రతి కేసు యొక్క స్వభావం, గత చరిత్ర, ప్రస్తుత స్థితి, ఎదురవుతున్న సమస్యలను లోతుగా విశ్లేషించారు. సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ భూవివాదాల పరిష్కారం కోసం అటవీ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల మధ్య సమాచార వినిమయం సమర్థవంతంగా ఉండాలని, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా, ప్రతి కేసును విధి విధానాల ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం అందేలా వ్యవహరించాలని, ఎటువంటి ఆలస్యం లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. భూవివాదాల పరిష్కారంలో స్పష్టత తీసుకురావడానికి సంబంధిత భూ రికార్డులు, మ్యాపులు, ఇతర పత్రాలను సమగ్రంగా సేకరించి, సక్రమంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. ప్రతి కేసుపై నిరంతర అనుసరణను కొనసాగిస్తూ, పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని, ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలనే దిశగా సబ్ కలెక్టర్ స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా భూవివాదాల పరిష్కారంలో వేగం పెరిగి, ప్రజలకు ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు పేరుతో అక్రమంగా గుట్టల మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**● సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్...**



**చిట్యాల మార్చి 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని నవాబుపేట శివారులోని రెండు గుట్టల మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఐ ఎం ఎల్ పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారుసహజ వనరులను తరలించడం అనేది సరైనది కాదు అని భవిష్యత్తులో వర్షాలు కూడా పరిస్థితి ఉండదని ఇక్కడ ఉన్నటువంటి రైతులకు పంటలు పండే అవకాశం కనుమరుగైపోతా ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు వలన ఏ నిరుపేద ప్రజలకు ఉపయోగము తెలియజేయాలని అన్నారు టేకుమట్ల చిట్యాల రెండు మండలాలకు ఇక్కడ ఉన్నటువంటి సహజ సంపద అయినటువంటి గుట్టల మట్టిని తరలిస్తూ నిరుపేద రైతుల దగ్గర తక్కువ ధరకు అగ్రిమెంట్ చేసుకుని ఇష్టానుసారంగా తరలిస్తున్న వ్యక్తుల పైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్. రామచందర్ మాదిగ పాల్గొన్నారు

# 'యశోద'లో 10నెలల పసికందుకు ప్రాణరక్షక చికిత్స

**● ఎముక మజ్జ వైఫల్యంతో బాధపడుతున్న చిన్నారి ● తండ్రి మూల కణాలతో హాప్లోయిడెంటికల్ ట్రాన్స్‌ప్లాంట్ ● స్టెమ్ సెల్ మార్పిడితో చిన్నారికి కొత్త జీవితం ● సోమాజిగూడ యశోద ఆసుపత్రి ప్రముఖ వైద్యులు, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ కుమార్**




**ఖమ్మం ప్రతినిధి, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఎముక మజ్జ వైఫల్యంతో పోరాడుతున్న చిన్నారికి తండ్రి మూల కణాలతో హాప్లోయిడెంటికల్ ట్రాన్స్‌ప్లాంట్ చేసి స్టెమ్ సెల్ మార్పిడితో 'యశోద' వైద్య బృందం కొత్త జీవితాన్ని అందించిందని హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ విక్రమ్ కుమార్ అన్నారు. ఖమ్మం యశోద మెడికల్ సెంటర్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యశోద ఆసుపత్రి బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ... ఎముక మజ్జ వైఫల్యంతో ప్రాణాపాయ స్థితిలో జీవితంతో పోరాడుతున్న 10 నెలల పసికందుకు యశోద ఆసుపత్రి వైద్యులు కొత్త ఆశలు నింపారన్నారు. చిన్నారికి అత్యాధునిక వైద్య సాంకేతికతతో అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి, జీవితం వైపు తిరిగి నడిపించారన్నారు. ఖమ్మం ప్రాంతానికి చెందిన ఈ పసిబిడ్డ, వారసత్వంగా వచ్చే 'అమెగాకార్యోసైటిక్ థ్రోంబోసైటోపెనియా' అనే అరుదైన వ్యాధితో బాధపడుతూ, తీవ్రమైన రక్తస్రావంతో ఉన్నాడు. చిన్నారి పరిస్థితి విషమించడంతో తల్లిదండ్రులు హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, ప్లేట్లెట్స్ సంఖ్య అత్యంత తక్కువగా ఉన్నట్లు గుర్తించారన్నారు. పరిస్థితి తీవ్రతను అంచనా వేసిన వైద్య బృందం, చిన్నారి ప్రాణాలను రక్షించేందుకు అత్యాధునిక 'హాప్లోయిడెంటికల్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్' చేయాలని నిర్ణయించిందన్నారు. డాక్టర్ విక్రమ్ కుమార్ నేతృత్వంలో, చిన్నారి తండ్రి మూల కణాలను ఉపయోగించి జనవరి 8న ఈ క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఇది అత్యంత నైపుణ్యం, సహనం, సమన్వయంతో చేసిన అరుదైన వైద్య ప్రక్రియగా తెలిపారు. చికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతూ, ప్రస్తుతం వైద్యపరంగా స్థిరంగా ఉన్నట్లు నిర్ధారించిన తర్వాతనే డిశ్చార్జ్ చేశారన్నారు. ఈ విజయవంతమైన చికిత్స వైద్య రంగంలో మరో మైలురాయిగా నిలిచింది. చిన్నారి ఆరోగ్యం ఇప్పుడు నిలకడగా ఉంది. సమయానికి సరైన చికిత్స అందించడం వల్లే ఇది సాధ్యమైందని డాక్టర్ విక్రమ్ కుమార్ అన్నారు. ప్రాణాల అంచున ఉన్న పసికందుకు వైద్యులు అందించిన ఈ కొత్త జీవితం, ఆధునిక వైద్యశాస్త్రం శక్తిని మరోసారి నిరూపించిందన్నారు. ఇది కేవలం ఒక చికిత్స విజయం మాత్రమే కాదు.. ఒక కుటుంబానికి తిరిగి వచ్చిన ఆశ, ఆనందం, జీవితం అన్నారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద హాస్పిటల్ మేనేజర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ లు బాలకృష్ణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రోజులో భవన అనుమతి

**● కల్లూరు మున్సిపాలిటీలో వేగవంతమైన సేవలు ● బిల్డ్ నౌ ద్వారా ఆన్లైన్ అనుమతుల ప్రక్రియ ● చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ప్రత్యేక దృష్టి ఫలితం ● ప్రజలకు పారదర్శక, వేగవంతమైన సేవలందింపు**



**కల్లూరు, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భవన నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న ఒక్కరోజులోనే వేగవంతమైన సేవలతో అనుమతి పత్రం ఇవ్వడం జరుగుతుందని మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు. కల్లూరు మున్సిపాలిటీగా అవతరించిన తరువాత భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియలో వేగం పెరిగింది. బిల్డ్ నౌ విధానం ద్వారా దరఖాస్తులు, ఫీజులు పూర్తిగా ఆన్లైన్‌లో స్వీకరించడం వల్ల ప్రజలకు సులభతరం అయ్యింది. కల్లూరు పట్టణంలోని సోమలింగారెడ్డి బజారులో నివసిస్తున్న సఫియా తన ఖాళీ స్థలంలో భవన నిర్మాణానికి అనుమతి కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన పత్రాలను తనిఖీ చేసి, ఒకే రోజులో అనుమతికి సిఫారసు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆన్లైన్‌లో అనుమతిని మంజూరు చేశారు. మంజూరైన అనుమతి కాపీని మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ , మేనేజర్ నాగేశ్వర్రావు కార్యాలయంలో దరఖాస్తుదారురాలుకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో భవన నిర్మాణం చేపట్టే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక మేనేజర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ భవన అనుమతులకు సంబంధించిన దరఖాస్తులు ఫీజులు పూర్తిగా ఆన్లైన్‌లోనే సమర్పించాలని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని పారదర్శక విధానంలో అనుమతులు పొందాలని సూచించారు.కల్లూరు మున్సిపాలిటీలో ఈ విధమైన వేగవంతమైన సేవలు అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిపాలన మరింత సమర్థవంతంగా మారుతోందని అభిప్రాయపడుతున్నారు.

# కల్లూరు మినీ స్టేడియంలో క్రీడా ప్రతిభ వికాసం

**35 మంది జిల్లా స్థాయికి అర్హత**

**ఎంపికల్లో ఉత్సాహంగా**

**పాల్గొన్న బాలబాలికలు**

**క్రీడాకారులకు ఉచిత భోజన వసతి**

**నిర్వాహకులకు అభినందనలు**







**కల్లూరు, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో క్రీడా పాఠశాల ఎంపికలలో భాగంగా బుధవారం కల్లూరు మినీ స్టేడియంలో నిర్వహించిన పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీలలో మొత్తం 35 మంది బాలబాలికలు పాల్గొన్నారు. అందులో 14 మంది బాలికలు, 21 మంది బాలురు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో పాల్గొన్న వారందరూ జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించడం విశేషం. జిల్లా స్థాయి పోటీలు ఈనెల 30వ తేదీన ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించబడనున్నాయి. ఈ పోటీలు ఖమ్మం జిల్లా యువజన మరియు క్రీడల అభివృద్ధి శాఖ అధికారి తుంబూరు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్నాయి.కల్లూరు రెవెన్యూ పరిధిలోని వివిధ మండలాల నుండి వచ్చిన క్రీడాకారులకు పోటీలు నిర్వహించగా, కల్లూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు సమన్వయంతో పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడా భీమా, రాధాకృష్ణ, తులసి, గౌతమ్, శ్రీను, సతీష్, నాగబాబు, దాసరి రమేష్ తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి పోటీల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పత్తిపాటి నివేదిత క్రీడాకారులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆశీర్వదించారు. అలాగే కల్లూరు మినీ స్టేడియం క్రీడా ప్రాంగణం అడ్మినిస్ట్రేటర్ పసుపులేటి వీర రాఘవయ్య పోటీల నిర్వహణకు పూర్తి సహకారం అందించారు.పోటీలకు హాజరైన క్రీడాకారులకు గుర్రం వెంకటేశ్వరరావు, మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ, రాచమళ్ల నాగేశ్వరరావు, కిరణ్ లు ఉచిత భోజన వసతి ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా క్రీడాకారులు, తల్లిదండ్రులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.కల్లూరులో నిర్వహించిన ఈ క్రీడా ఎంపికలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా కల్లూరు క్రీడాకారులు రాణించాలని ఆశిస్తున్నారు.

# మల్కాజిగిరి కమిషనర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఉప్పల్, మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** నూతనంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణ రెడ్డి ని ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకుడు మనోహర్, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ, జర్నలిస్టు సంఘ నాయకుడు సంతోష్ తదితరులు కమిషనర్ కార్యాలయంలో సమావేశమయ్యారు.నూతన బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన వారు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో షెడ్యూల్డ్ కులాలు, అనగారిన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# కాటేపల్లి రజనీకాంత్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**బీఆర్ఎస్ యువనేత పోట్రు ప్రవీణ్ ఆధ్వర్యంలో సన్మానం**

**అయ్యప్ప ఆశీస్సులతో ముందుకు సాగాలని ఆకాంక్ష**




**కల్లూరు, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :**పట్టణానికి చెందిన అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ జన్మదినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పోట్రు ప్రవీణ్ తన అనుచరులతో కలిసి రజనీకాంత్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు.అనంతరం రజనీకాంత్ దంపతులకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారి జీవితం ఇలాగే సంతోషంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రజనీకాంత్ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, ప్రజల్లో మరింత మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని కోరారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అనంతరం రజనీకాంత్ దంపతులు ఏర్పాటు చేసిన విందులో ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ అనుచరులు గద్దె నరేష్, స్నేహితులు, ప్రముఖులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# చిలుకోయలపాడు గ్రామంలో ఆదర్శంగా నిలుస్తున్న ఆదర్శ యూత్

**● స్నేహితులకు ఆర్థిక సాయం అందజేసిన యువకులు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం**



**సీరోల్, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిలుకోయలపాడు గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ కమిటీ మరోసారి తమ సేవా మనసును చాటుకుంది. గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ కమిటీ సభ్యుని యొక్క తల్లి తిరుపతి సుభద్ర ఇటీవల గుండెపోటు మరణించగా ఆదర్శ యూత్ సభ్యులు వారి దశదిన కర్మ కు యూత్ కమిటీ అధ్యక్షులు బాలిన రవికుమార్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. స్నేహితుడి కష్టసమయంలో తోడుగా నిలవాలనే ఉద్దేశంతో కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి అందించారు. ఈ సహాయం ద్వారా ఖర్చులకు కొంత ఊరట లభించిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత ఆదర్శ యూత్ సభ్యుల సేవాభావాన్ని ప్రశంసిస్తూ, యువత సమాజ సేవలో ముందుండడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. అవసర సమయంలో ఒకరికొకరు అండగా నిలవడం సమాజ ఐక్యతకు నిదర్శనమని అన్నారు. చిలుకోయలపాడు గ్రామంలో ఆదర్శ యూత్ కమిటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఇతర యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. భవిష్యత్తులో కూడా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని కమిటీ సభ్యులు ఆదర్శ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో యూత్ కార్యదర్శి బాలిన గణేష్, ఉపాధ్యక్షులు పసలాది ప్రసాద్, కన్వీనర్ నాగటి ప్రభాకర్, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- ఖమ్మం నగరనాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు యలమందల జగదీష్**



**ఖమ్మం, ప్రతినిధి మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ పరిధిలో లో నివాసముంటున్న నిరుపేద నాయి బ్రాహ్మణ కుల కులస్తుడు వికలాంగుడైన తూముల శ్రీనివాస్. కులవృత్తిలో భాగంగా శ్రీనివాస్ నగర్ పెట్రోల్ బంకు పక్కన చిన్న డబ్బా షాపు పెట్టుకుని కులవృత్తి చేసుకుంటూతను భార్య ఇద్దరు పిల్లలను చదివించుకుంటూ జీవనం. సాగిస్తున్నాడు గత సంవత్సరం కాలము నుండి అనారోగ్యంతో. బాధపడుతూ ఇంటికి పరిమితమైననందున కుమారుడు చదువు మానేసుకుని మెడికల్ షాప్ లో పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు తన తండ్రి మరణంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ న్న విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ తను అందుబాటులో లేకున్నా తన తోటి మిత్రులు జర్నలిస్టువృత్తిలో పనిచేస్తున్న పొన్నెబోయిన. పానకాలరావు వుల్లోజి. రమేష్. లద్వారాశ్రీనివాస్నగర్ లోని వారి నివాసముంటున్న ఇంటి వద్దకు వెళ్లివారికుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు

# సీఎంఆర్ఎఫ్ ఎల్టీసీ మంజూరుపత్రాన్ని అందజేస్తున్న వెంకట సాయి నగర్ కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి



**రామాంతాపూర్, మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్) :** రామాంతాపూర్ పరిధిలోని వెంకట సాయి నగర్ కాలనీకి చెందిన మల్లెపల్లి మహేష్ గౌడ్ కుమారుడు అజయ్‌కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 60000వేల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మేరకు ఎల్టీసీ పత్రాన్ని కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి కాలనీ సభ్యులు వారి బృందం సభ్యులు కలిసి బాధితుడి తండ్రి మహేష్ గౌడ్ కు అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి సహకారంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఎల్ఓసీ పొందడంతో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరయ్యిందని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడికి నిమ్స్ ఆసుపత్రిలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రమేష్ గౌడ్, గౌరవ సలహాదారులు రవి ,సంజీవ, స్వామి, శంకర్, టీం సభ్యులు ఆర్. గోవింద్, అశోక్, నవీన్, రామకృష్ణ , విద్యాసాగర్ , , నరసింహ, శివ , శ్రీనివాస్ గౌడ్, ఐలేష్ యాదవ్, వీర బ్రహ్మచారి ,మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

**ఉద్యోగాల నోటిఫికేషన్స్ విడుదల చేయకుంటే సీఎం ఇంటిని ముట్టడిస్తాం... ఖబడ్దార్**

**ఉద్యోగాల నోటిఫికేషన్ల నమోదుకు ఓ.టి.ఆర్ కటాఫ్ డేట్ ను తొలగించి, నిరంతరం కొనసాగించాలి**

**ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ అధ్వర్యంలో భట్టి క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నం, అడ్డుకున్న పోలీసులు నేతల అరెస్ట్**











**ఖమ్మం ప్రతినిధి, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పదివేల కోట్ల విద్యార్థుల ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగాల నోటిఫికేషన్లు, నిరుద్యోగ భృతి ఇవ్వకుంటే, ఉద్యోగాల నోటిఫికేషన్ల నమోదుకు ఓ.టి.ఆర్ కటాఫ్ డేట్ ను తొలగించి, నిరంతరం కొనసాగించకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం అన్ని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మామిళ్ళ శ్రీనాథ్ రెడ్డి, చింతల రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ లు హెచ్చరించారు. ఖమ్మం పాత బస్టాండ్ గిరి ప్రసాద్ విగ్రహం నుండి ర్యాలీగా బయల్దేరి అంబేద్కర్ విగ్రహం వద్ద మీదుగా బుధవారం ఆర్థిక శాఖామంత్రి భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించడంతో విద్యార్థి యువజన సంఘాల నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట, అడ్డగింత అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేది కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి, యువజన వ్యతిరేక ప్రభుత్వం మేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 8.22శాతం నిధులు కేటాయించడంలోనే, ఉద్యోగాల నోటిఫికేషన్ల, నిరుద్యోగ భృతి గురించి కనీసం ప్రయత్నించలేనీ, విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో తెలిసిందన్నారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు. కనీసం విద్యారంగానికి, యువతకు కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగానికి, నిరుద్యోగులకు కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఈ సంవత్సరానికి 8.22శాతం మాత్రమే కేటాయించడం దారుణం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదివేల కోట్ల పెండింగ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వ మాత్రం కేవలం పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ 4.343 కోట్లు కేటాయించి చేతులు దులుపుకోవడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకుల పరిస్థితి ఏంటి? సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా, ప్రభుత్వ పాఠశాల ఊసే లేదు అన్నారు. డిగ్రీ కళాశాలలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలకు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు, విద్యా దారిద్ర్యానికి దారి తీస్తాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30శాతం అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధికి, పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల నమోదుకు ఓ.టి.ఆర్ కటాఫ్ డేట్ ను తొలగించి, నిరంతరం కొనసాగించకుంటే సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాగం లోకేష్, షేక్ నాగుల్ మీరా, బుర్ర మనోజ్, చెన్నంశెట్టి ఆకాష్, జిల్లా నాయకులు పవన్, వెంకటేష్, గోపి, కార్తీక్, సందీప్, నాగరాజు, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ వేముల చట్టాన్ని అడ్డుకుంటాం

**● రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి**

**కరీంనగర్ టౌన్ మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** అగ్రవర్ణ విద్యార్థులను వేదింపులకు గురి చేసి, మానసికంగా కుంగతీయలని విద్య సంస్థలలో రోహిత్ వేముల చట్టాన్ని అడ్డుకొని తీరుతామని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. రోహిత్ వేముల చట్టం తీసుకువచ్చి అగ్రవర్ణ విద్యార్థులను తెలంగాణ రాష్ట్రంలో చదవకుండా చెయ్యాలనేది ఒక కుట్రపూర్తంగా ప్రభుత్వం ఆడుతున్న నాటకం అని సంధి తిరుపతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే తరగతి గదిలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి విద్యార్థులు ఇప్పటివరకు చదువుకోవడం జరిగింది, కానీ రోహిత్ వేముల చట్టం వచ్చిన తర్వాత అగ్రవర్ణ విద్యార్థులు క్లాస్ రూమ్ లో ఒకే బెంచ్ లో కూర్చోవాలన్నా భయభ్రాంతులకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ చట్టం ఎక్కువగా అగ్రవర్ణ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టి అగ్రవర్ణ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రభావం చూపుతుంది. రోహిత్ వేముల చట్టం ద్వారా అగ్రవర్ణం విద్యార్థులను బ్లాక్ మెయిల్ చేసి లేనిపోని కేసుల్లో ఇరికించి చదవకుండా చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని ఆయన అన్నారు. ముఖ్యంగా అగ్రవర్ణ అమ్మాయిలను టార్గెట్ గా చేసి వారికి నచ్చినట్టుగా ప్రవర్తించి బ్లాక్ మెయిల్ ద్వారా లొంగదీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ చట్టం ప్రభుత్వం అగ్రవర్ణాలపై ఒక పథకం ప్రకారం కుట్రలు పన్నుతుంది అగ్రవర్ణ ప్రజలను బతకకుండా చేస్తుందని అన్నారు. తాజాగా ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు విధి విధానాలను రూపకల్పన క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. రెడ్డి సామాజిక వర్గం అనుకున్నది ఒక్కటి అయ్యింది ఒక్కటి, కక్షగట్టి రెడ్డి సామాజిక వర్గాన్ని అనుగదొక్కడం జరుగుతుంది. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఈ ప్రభుత్వాన్ని వాళ్ళు తీసుకునే నిర్ణయాలను చట్టాల ద్వారానే ఎదుర్కొంటాం అని సంధి తిరుపతి రెడ్డి అన్నారు.



# పెన్షనర్ల విభజనకు వ్యతిరేకంగా గళమెత్తిన వృద్ధులు







**- పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం రద్దు చేయాలంటూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసనలు**

**- నల్ల బ్యాడ్జీలతో ర్యాలీలు**

**- హక్కుల పరిరక్షణ కోసం కేంద్రానికి మహా విజ్ఞాపన**





**ఖమ్మం ప్రతినిధి, మార్చి 25 (పిసిడబ్ల్యూ న్యూస్) :** "పెన్షన్ మా హక్కుడ విభజన మాకు వద్దు" అంటూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెన్షనర్లు ఏకగ్రీవంగా గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి 25న పార్లమెంటులో ఆమోదించిన పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ, వృద్ధుల మనోభావాలను వ్యక్తపరుస్తూ జిల్లా అంతటా నిరసనలు వెల్లువెత్తాయి. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుతో దేశవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలోని వివిధ మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద, అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం వందలాది మంది పెన్షనర్లు ఒకటై ఆందోళన చేపట్టారు. చేతుల్లో ప్లకార్డులు, ఛాతీలపై నల్లబ్యాడ్జీలు ధరించి, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "ఈ చట్టం పెన్షనర్లను వర్గాలుగా విడదీస్తుందిడ ఇది మా హక్కులను హరిస్తుంది" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. మార్చి 25ను 'నిరసన దినం'గా పాటిస్తూ, ప్రధానమంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లేందుకు మహా విజ్ఞాపన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం. సుబ్బయ్య, టి. వేణు మాట్లాడుతూడ "పెన్షన్ అనేది వృద్ధులకు ఆర్థిక భరోసా మాత్రమే కాదు, వారి గౌరవానికి ప్రతీక. అలాంటి హక్కును వర్గాలుగా విభజించడం అన్యాయం. గతంలో సాధించిన న్యాయపోరాట ఫలితాలను ఈ చట్టం దెబ్బతీస్తోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న ప్రతి పెన్షనర్‌కు సమానంగా సవరణలు అమలు చేయాలని, విభజన విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారికి ప్రధానమంత్రికి పంపించే వినతి పత్రాన్ని అందజేశారు. జీవితాంతం సేవచేసి, ఇప్పుడు గౌరవప్రదమైన జీవనం కోసం ఆశపడుతున్న పెన్షనర్ల గళం ఇది. వారి హక్కులను కాపాడాలనే ఈ పోరాటండ సమానత్వం కోసం, న్యాయం కోసం సాగుతున్న నిస్వార్థ ఉద్యమంగా మారింది. ఈ నిరసనలో ఆర్థిక కార్యదర్శి వెంకట్ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు పి. సాంబశివరావు, ఆర్. దుర్గాదేవి, జిల్లా కార్యదర్శి టి. జనార్దన్ రావు, ఖాజా మొయి నుద్దీన్, పి. జానయ్య, జిల్లా నాయకులు బి. ఉపేందర్ రావు, సి. బాబురావు, నగరశాఖ నాయకులు పి. బసవరావు, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, రమేష్, ఆదినా రాయణ, సిహెచ్. బాబు పాల్గొన్నారు.

# చిట్యాలలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: ఎస్ఐ పోచంపల్లి సతీష్



**చిట్యాల, మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల పరిధిలో పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ స్పష్టం చేశారు.మండలంలోని పెట్రోల్ బంక్ యజమానులతో ఎస్ఐ తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:బంకుల్లో సరిపడా పెట్రోలియం నిల్వలు అందుబాటులో ఉన్నాయి.అపోహలు నమ్మకండి: సోషల్ మీడియాలో లేదా బయట వినిపించే పెట్రోల్ కొరత వార్తలు (బ్యాచ్ ఉదంతాలు) కేవలం పుకార్లు మాత్రమే. వాటిని నమ్మి ప్రజలు కంగారు పడవద్దు. బంక్ యజమానులకు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించవద్దని యజమానులకు సూచించారు.పెట్రోల్ కోసం బంకుల వద్ద అనవసరంగా గుమిగూడి ట్రాఫిక్ సమస్యలు సృష్టించవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వదంతులను నమ్మకండి..

- **పెట్రోల్ మరియు డీజీల్ (ఇంధన) నిల్వలు పుష్కలంగా ఉన్నాయి: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్పష్టీకరణ**



**కరీంనగర్ టౌన్ మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ వస్తున్న వార్తలపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ స్పందించారు. ఈ మేరకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ ప్రకటన విడుదల చేశారు.కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడినంత పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఇంధన సరఫరా వ్యవస్థ ఎప్పటిలాగే సక్రమంగా కొనసాగుతోంది. ఎక్కడా ఎటువంటి కొరత లేదు.సోషల్ మీడియాలో లేదా ఇతర మార్గాల్లో వచ్చే తప్పుడు సమాచారాన్ని, పుకార్లను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. కొరత ఏర్పడుతుందనే భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేయవద్దని, ఇళ్లలో నిల్వ చేయడం ప్రమాదకరమని కమిషనర్ హెచ్చరించారు.“ప్రజలు శాంతంగా ఉండాలి. ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం ఇచ్చే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి. అత్యవసర పరిస్థితులు ఏవీ లేవు, కావున ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

# గుడుంబా విక్రేతలకు హెచ్చరిక!: ఎస్ఐ సతీష్



**చిట్యాల మార్చి 25(పీసీడబ్ల్యు న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, అక్రమంగా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా లేదా రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవు. ఎస్సై సతీష్ అన్నారుతండాల్లో లేదా శివారు ప్రాంతాల్లో ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి. అని. అన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

- **భారీగా బెల్లం పానకం ధ్వంసం: ఎస్సై సతీష్**





**చిట్యాల మార్చి 25(పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంపాసిగడ్డ తండా శివారు ప్రాంతంలో నాటు సారా (గుడుంబా) తయారీ జరుగుతుందన్న నమ్మదగిన సమాచారం మేరకు, చిట్యాల ఎస్.ఐ. పోచంపల్లి సతీష్. ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సుమారు 500 లీటర్ల బెల్లం పానకం మరియు 5 లీటర్ల తయారు చేసిన గుడుంబాను పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బెల్లం పానకాన్ని పోలీసులు అక్కడికక్కడే కుమ్మరించి ధ్వంసం చేశారు. నిందితుడిపై కేసు నమోదు:నాటు సారా కాస్తున్న నిందితుడు కుమార్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ లాల్ సింగ్, రాజు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# లక్ష్యంతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి






**రామడుగు మార్చి 25 (పీసీడబ్ల్యు న్యూస్):** రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట శ్రీ ప్రగతి పాఠశాలలో వార్షికోత్సవం అట్ట హాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ట్ర స్మారాష్ట్ర ముఖ్య సలహాదారులు యాదగిరి శేఖర్ రావుఅతిథిగా హాజరయ్యారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక లక్ష్యంతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తరగతి గదులలో తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ట్రస్మ రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్ రావు గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ మండల విద్యాశాఖ అధికారి రంగనాథ శర్మ పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ డైరెక్టర్లు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు ఉపాధ్యాయుల బృందం తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** బడ్జెట్ అవుట్‌రీచ్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బడ్జెట్ ఔట్ రీచ్ ప్రోగ్రామ్ కు సంబంధించి జిల్లా అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు బడ్జెట్ అవుట్‌రీచ్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన తేదీన జిల్లా స్థాయి సమావేశాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి అధ్యక్షతన నిర్వహిస్తామన్నారు. ఇందులో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాలను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నిర్వహించాలన్నారు. 2026-27 సంవత్సరానికి గాను ఆయా శాఖలకు కేటాయించిన బడ్జెట్ వివరాలతో పాటు స్వర్ణాంధ్ర విజన్ కు సంబంధించిన కే.పి.ఎల్.ఎస్ గురించి కూడా ఈ సమావేశాల్లో చర్చించాలన్నారు. అన్ని శాఖలు తమకు కేటాయించిన బడ్జెట్ వివరాలను మండలాల వారీగా నివేదికలు సిద్ధం చేసి సిపిఓ కి అందజేయాలన్నారు. నియోజకవర్గ మరియు జిల్లా స్థాయిల్లో ఖచ్చితమైన వివరాలతో ప్రెస్ మీట్‌లను నిర్వహించాలన్నారు. సేవా రంగం అభివృద్ధి చెందితేనే తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. సేవా రంగానికి సంబంధించిన అన్ని శాఖలు జిడిడిపి, తలసరి ఆదాయం పెంపు దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ సెక్టర్, మ్యానుఫాక్చరింగ్ సెక్టార్ ల అభివృద్ధి చేయడం పై దృష్టి పెట్టిందని కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ కి సంబంధించి పూర్తిస్థాయి వివరాలను అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ , సిపిఓ భారతి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో గ్లోబల్ కనెక్ట్.. సింగపూర్‌తో ఏపీ చర్చలు

**సింగపూర్ ప్రతినిధులతో మంత్రి అచ్చెన్నాయుడు వీడియో కాన్ఫరెన్స్**


**డేటా ఆధారిత పాలసీల దిశగా అడుగులు**

**ఎగుమతుల పెంపు, పెట్టుబడుల ఆకర్షణపై మంత్రి వివరణ**

**తీర ప్రాంత అభివృద్ధి, మత్స్య రంగంపై ప్రత్యేక దృష్టి**

**వ్యవసాయం, ఆహార భద్రత, సరఫరా వ్యవస్థలపై విస్తృత చర్చలు**

**ఫుడ్ సెక్యూరిటీ నుంచి లాజిస్టిక్స్ వరకూ.. సమగ్ర చర్చలు జరిపిన మంత్రి అచ్చెన్న**



**అమరావతి మార్చి 25(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సింగపూర్ దేశ ప్రతినిధులతో బుధవారం విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి కీలక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ రంగంలో గ్లోబల్ కనెక్టివిటీ, ఆహార భద్రత, సరఫరా వ్యవస్థలు, ఆధునిక సాంకేతికత వినియోగంపై విస్తృతంగా చర్చించారు. సింగపూర్ దేశం తన అవసరాల కోసం సుమారు 80 శాతం ఆహార ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో, ఆ దేశం అనుసరిస్తున్న ఆహార భద్రతా విధానాలు, నిల్వ పద్ధతులు, సరఫరా అనుబంధాల నిర్వహణపై మంత్రి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆహార ఉత్పత్తుల సంరక్షణ చర్యలు, సమయానికి సరఫరా, సమర్థవంతమైన రవాణా నిర్వహణపై సింగపూర్ ప్రతినిధులు అమలు చేస్తున్న విధానాలను వారు వివరించారు. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఉన్న అవకాశాలు, ఎగుమతుల పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, పెట్టుబడుల ఆహ్వానం వంటి అంశాలపై మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. రైతులకు లాభసాటి ధరలు అందించే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. పబ్లిక్ పాలసీల రూపకల్పనలో సాధారణ ప్రజల అభిప్రాయాలను ఎలా సేకరిస్తారు, వాటిని ఎలా అమలు చేస్తారు అనే అంశంపై ఇరు పక్షాల మధ్య చర్చ జరిగింది. సింగపూర్ ప్రతినిధులు డేటా అనలిసిస్, యుటిలైజేషన్ ద్వారా పాలసీలను ఎలా రూపొందిస్తారో వివరించారు. ఈ విధానాలను రాష్ట్రంలో కూడా అమలు చేసే అవకాశాలపై మంత్రి ఆసక్తి వ్యక్తం చేశారు. సముద్ర తీర ప్రాంత అభివృద్ధి, తీర ప్రాంత వ్యవసాయం, మత్స్య రంగానికి సంబంధించిన అవకాశాలు, తీర ప్రాంత మౌలిక సదుపాయాల పెంపు వంటి అంశాలపై కూడా చర్చించారు. సింగపూర్ లో అమలు చేస్తున్న ఆధునిక తీర అభివృద్ధి నమూనాలను రాష్ట్రంలో అనుసరించే అవకాశాలను పరిశీలించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కోల్డ్ స్టోరేజ్ మేనేజ్‌మెంట్ పై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. ఆహార ఉత్పత్తుల నిల్వ, నాణ్యత పరిరక్షణ, నష్టాలను తగ్గించే విధానాలు, ఆధునిక కోల్డ్ చైన్ వ్యవస్థలపై ఇరు పక్షాలు ప్రశ్నలు అడిగి సమాధానాలు ఇచ్చుకున్నారు. ఈ రంగంలో సాంకేతిక సహకారం పెంపుపై చర్చించారు. ఇరు దేశాల మధ్య వ్యవసాయ రంగంలో సహకారం, జ్ఞాన మార్పిడి, పెట్టుబడుల అవకాశాలు మరింత బలోపేతం అవుతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆధునిక వ్యవసాయ విధానాలు, సరఫరా వ్యవస్థలను మెరుగుపరచడానికి ఈ చర్చలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ అఫిషియో, వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ కోసం మొదట 'లవ్ స్టోరీ'..
### కొడాలి నాని ఎంట్రీతో మారిన కథ



టాలీవుడ్ మాస్ డైరెక్టర్ వీవీ వినాయక్ అంటేనే హై-వోల్టేజ్ యాక్షన్ సీన్లు, పవర్ ఫుల్ డైలాగులు గుర్తొస్తాయి. జూనియర్ ఎన్టీఆర్ కెరీర్‌ను మలుపు తిప్పిన 'ఆది' సినిమా వెనుక ఉన్న ఒక కథ గురించి ఆయన తాజాగా వివరించారు. వినాయక్ తన కెరీర్ ఆరంభంలో తారక్ కోసం ఒక క్యూట్ లవ్ స్టోరీని సిద్ధం చేశారట. అప్పట్లో తారక్ ఇమేజ్‌ను బట్టి ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ తీస్తే బాగుంటుందని ఆయన భావించారట.వినాయక్ తారక్‌కు కథ చెబుతున్న సమయంలో అక్కడికి వచ్చిన కొడాలి నాని జోక్యం చేసుకుని.. "మా హీరోతో లవ్ స్టోరీ వద్దు. మాస్ జనాన్ని ఊపేసే ఒక పక్కా కమర్షియల్ సినిమా తీయండి" అని సూచించారట. ఆ మాట వినాయక్ ఆలోచనా దృక్పథాన్ని మార్చేసింది. వెంటనే లవ్ స్టోరీని పక్కన పెట్టి, రాయలసీమ ఫ్యాక్షన్ నేపథ్యంలో 'ఆది' కథను సిద్ధం చేశారట.'ఆది' సినిమాతోనే తారక్ ఒక కంప్లీట్ మాస్ హీరోగా ఎదిగారు. 'అమ్మ తోడు.. అడ్డంగా నరికేస్తా' అనే డైలాగ్ అప్పట్లో ఒక ఊపు ఊపింది. 2002లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడమే కాకుండా, వినాయక్ ను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టింది.

# సీనియర్ హీరోల యంగ్ స్ట్రాటజీ!



టాలీవుడ్ లో ఇప్పుడు ఒక సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. ఒకప్పుడు సీనియర్ హీరోలు కేవలం అనుభవజ్ఞులైన దర్శకులతోనే పనిచేయడానికి మొగ్గు చూపేవారు. కానీ మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా తమను తాము కొత్తగా ఆవిష్కరించుకోవడానికి సీనియర్ స్టార్లు యంగ్ డైరెక్టర్ల వైపు చూస్తున్నారు. ఈ యంగ్ స్ట్రాటజీ టాలీవుడ్‌లో సరికొత్త రికార్డులకు పునాది వేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ఈ విషయంలో ముందు వరుసలో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు చిత్రంతో 400 కోట్ల వసూళ్లు సాధించి బాక్సాఫీస్ వద్ద సత్తా చాటారు.తాజాగా చిరంజీవి దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ కల్ట్ చిత్రం చేయడానికి రెడీ అవుతున్నారు. దర్శకుడిగా శ్రీకాంత్ కు ఇది మూడవ చిత్రం మాత్రమే. అయినా అన్నయ్య ఎక్కడా వెనక్కి తగ్గలేదు. తన మార్క్ హిట్ ఇస్తాడు? అనే నమ్మకంతో ముందుకెళ్తున్నారు. ఈ చిత్రాన్ని నేచురల్ స్టార్ నాని సమర్పిచడం అన్నది మరో ఎత్తు. ఈ ఛాన్స్ తో చిరంజీవి కుర్ర హీరోలకు ఏమాత్రం తీసిపోని ఎనర్జీతో మరో సినిమా చేస్తున్నారని క్లారిటీ వచ్చేసింది. అలాగే నటసింహ నందమూరి బాలకృష్ణ కూడా పంథా మార్చుకున్నారు. వరుస హిట్లతో దూసుకుపోతున్న బాలయ్య తన 112వ సినిమా కోసం సరిపోదా శనివారం ఫేమ్ వివేక్ ఆత్రేయకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. క్లాస్ కథలు రాసే వివేక్ ఆత్రేయ బాలయ్య కోసం ఓ పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ క్రేజీ కాంబినేషన్ 2027 సమ్మర్ కానుకగా విడుదలయ్యే అవకాశం ఉంది. బాలయ్య మాస్ ఇమేజ్‌కు వివేక్ ఇంటెలిజెంట్ స్క్రీన్‌ప్లే తోడైతే బాక్సాఫీస్ వద్ద జాతరే. అక్కినేని నాగార్జున తొలి నుంచి కొత్త దర్శకులను ప్రోత్సహించడంలో ముందుంటారు. తాజాగా తన ప్రతిష్టాత్మక 100వ సినిమా బాధ్యతలను కోలీవుడ్ యంగ్ డైరెక్టర్ కార్తీక్ తంగవేలుకు అప్పగించిన సంగతి తెలిసిందే. దర్శకుడిగా కార్తీక్ కి పెద్దగా అనుభవం లేదు. తొలి సినిమా కూడా భారీ విజయం సాధించింది లేదు.కానీ నాగ్, కార్తీక్ కథను, మేకింగ్ ను నమ్మి ముందుకెళ్తున్నారు. ల్యాండ్ మార్క్ చిత్రాన్నే కార్తీక్ చేతుల్లో పెట్టారంటే యంగ్ మేకర్ ని కింగ్ ఎంతగా నమ్ముతున్నారు? అన్నది అర్థం పడుతుంది. నాగ్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే చిత్రమవుతుందని అభిమానులంతా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. విక్టరీ వెంకటేష్ కూడా ఈ యంగ్ డైరెక్టర్ల రేసులో వెనుకబడలేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం పూర్తి చేసిన వెంటనే తన ఫేవరెట్ డైరెక్టర్ అనిల్ రావిపూడితో మరోసారి చేతులు కలపనున్నారు. ఈ చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. దగుబాటి - నందమూరి హీరోలను ఒకే తెరపై చూపించడం అనీల్ కు ఇదే తొలిసారి. 2027 సంక్రాంతికి ఒక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌ను అందించబోతున్నారు. మొత్తానికి టాలీవుడ్ సీనియర్ హీరోలు తమ అనుభవాన్ని యంగ్ డైరెక్టర్ల కొత్త ఆలోచనలతో జోడించి బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఈ మార్పు కేవలం వసూళ్లకే కాకుండా తెలుగు సినిమా పరిధిని పెంచడానికి కూడా దోహదపడుతోంది.

## దుల్కర్ సల్మాన్ గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించిన శృతి హాసన్

వెండితెరపై స్టార్ కిడ్స్‌గా అడుగుపెట్టిన శృతి హాసన్, దుల్కర్ సల్మాన్ తమకంటూ మంచి గుర్తింపును తెచ్చుకున్నారు. మరోవైపు, వీరి మధ్య చిన్నప్పటి నుంచే ఒక వింతైన స్నేహం ఉందన్న విషయం తాజాగా బయటపడింది. వీరిద్దరూ చెన్నైలోని ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న శృతి... దుల్కర్‌తో తనకున్న స్పెషల్ మెమొరీస్‌ను పంచుకున్నారు.తామిద్దరూ చెన్నైలోని రెండు వేర్వేరు ప్రముఖ పాఠశాలల్లో క్లాస్‌మేట్స్‌గా ఉన్నామని, స్టార్ కిడ్స్ అనే ఫీలింగ్ లేకుండా చాలా సాధారణంగా పెరిగామని శృతి చెప్పుకొచ్చారు. స్కూల్లో ఉన్నప్పుడు దుల్కర్ తనను 'సోంబి' అని పిలిచి ఆటపట్టించేవాడట. దానికి కారణం.. అప్పట్లో స్కూల్ ఫంక్షన్‌లో శృతి 'సోంబి' అనే పాటను పాడటమే. ఆ పాట విన్నప్పటి నుంచి దుల్కర్‌కు ఆమె పేరు 'సోంబి' అయిపోయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, స్కూల్లో ఉన్న చాలామంది పిల్లలకు ఆమె పేరు శృతి అని కూడా తెలియదట. కేవలం 'కమల్ హాసన్ కూతురు' అని మాత్రమే గుర్తుంచుకునేవారని నవ్వుతూ గుర్తు చేసుకున్నారు.చిన్నప్పుడు క్లాస్‌మేట్స్‌గా అల్లరి చేసిన ఈ ఇద్దరూ, ఇప్పుడు పవన్ సాదినేని దర్శకత్వంలో రాబోతున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో కలిసి నటించబోతున్నారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దుల్కర్ సల్మాన్ సరసన శృతి హాసన్ ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుందని సమాచారం.





## రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలి : పవన్ కల్యాణ్



'పెద్ది' సినిమా షూటింగ్ సమయంలో ప్రముఖ నటుడు రామ్‌చరణ్ గాయపడిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంపై ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. సినిమా చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్ గాయపడ్డారని తెలిసిందని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు జనసేన పార్టీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసింది.రామ్‌చరణ్ హీరోగా, బుచ్చిబాబు దర్శకత్వంలో 'పెద్ది' చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న విడుదల చేయాలని చిత్ర నిర్మాతలు భావిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. చిత్రీకరణ సందర్భంగా రామ్‌చరణ్‌కు స్వల్పగాయమైంది. ఆయన కంటి సమీపంలో చిన్న గాయం అయినట్లు తెలుస్తోంది. చిన్న గాయమేనని, కొన్నిరోజులు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని తెలుస్తోంది. రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలని పలువురు ప్రముఖులు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

## వయసు కాదు కెమిస్ట్రీ ముఖ్యం.. అక్షయ్ కుమార్

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ తన రాబోయే చిత్రం 'భూత్ బంగ్లా'లో కథానాయిక వామిక గబ్బితో నటిస్తున్న విషయంపై వస్తున్న విమర్శలకు స్పందించారు. తనకంటే వయసులో చాలా చిన్నవారైన హీరోయిన్లతో రొమాన్స్ చేయడంపై సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చకు ఆయన ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ విమర్శలపై మాట్లాడుతూ.. సినిమాల్లో పాత్రల మధ్య కెమిస్ట్రీనే ప్రధానం తప్ప వయసు కాదని అక్షయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. కథ, దర్శకుడి విజన్ ప్రకారమే నటీనటుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక నటుడిగా విభిన్నమైన పాత్రలు పోషించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రేక్షకులు సినిమాను వినోద సాధనంగానే చూడాలని కోరారు.గత కొంతకాలంగా అక్షయ్ కుమార్ తన చిత్రాల్లో తన కంటే 20-30 ఏళ్లు చిన్నవారైన హీరోయిన్లతో నటిస్తున్నారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. ఇప్పుడు ప్రియదర్శన్ దర్శకత్వంలో వస్తున్న 'భూత్ బంగ్లా'లో కూడా యువ నటి వామిక గబ్బి హీరోయిన్‌గా ఎంపికవడంతో ఈ చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. చాలా కాలం తర్వాత అక్షయ్ కుమార్, ప్రియదర్శన్ కాంబినేషన్‌లో హారర్ కామెడీ జానర్‌లో 'భూత్ బంగ్లా' చిత్రం రాబోతోంది. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'భూల్ భులైయా' తరహాలోనే ఈ చిత్రం కూడా ఉండబోతోందని ప్రచారం జరుగుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో అక్షయ్, వామికతో పాటు ప్రముఖ హాస్యనటులు పరేష్ రావల్, రాజ్ పాల్ యాదవ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## హైదరాబాద్‌లో వెలసిన 'వారణాసి'..

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో రానున్న ప్రతిష్మాత్మక చిత్రం 'వారణాసి'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఒక భారీ సెట్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రమైన వారణాసిలోని గంగా నది తీరాన్ని, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా ఈ సెట్‌ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో ఒక కీలకమైన సన్నివేశాన్ని వారణాసి నేపథ్యంలో చిత్రీకరించేందుకు రాజమౌళి ఈ ఏర్పాట్లు చేస్తున్నారని సినీ వర్గాల సమాచారం. తన సినిమాలలో లొకేషన్లకు, సెట్టింగులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే రాజమౌళి, ఈసారి కూడా తన మార్క్‌ను చూపిస్తున్నారు. ప్రపంచ యాత్ర (గ్లోబ్ ట్రాటింగ్) నేపథ్యంలో సాగే అడ్వెంచర్ కథ అయినప్పటికీ, అందులో భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా వారణాసిని జోడించడం విశేషం.ఈ సినిమాలో మహేశ్ బాబు ఒక సాహసికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇందుకోసం ఆయన ఇప్పటికే పొడవాటి జుట్టు, గడ్డంతో సరికొత్త మేకోవర్‌లో సిద్ధమయ్యారు. ఆయన న్యూ లుక్ ఫొటోలు కూడా గతంలో వైరల్ అయ్యాయి. ప్రస్తుతం తన పాత్రకు అవసరమైన ఫిజిక్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

